



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 17 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం -13 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




## తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,సాయి సూర్య

మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించను న్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల,

- మిగతా 2లో పేజిలో

## కోటరీ గుప్పటిట్లో జగన్

- అందుకే బయటకు రాక తప్పలేదు
- మాజీ ఎంపి విజయసాయి రెడ్డి
- కాకినాడపోర్టుపై సిఐడి విచారణకు హాజరు

జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు.



వివరాలు 2లో

## అసెంబ్లీకి సభ్యులందరూ రావాలి..

### బడ్జెట్‌పై చర్చలో పాలుపంచుకోవాలి

- బడ్జెట్ అంకెల కూర్పు మాత్రమే కాదు.. భవిష్యత్తుకు ప్రతిబింబం
- పౌరుల ఆకాంక్షలు నెరవేరేలా కేటాయింపులు.. అందరికీ అభివృద్ధి ఫలాలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వ సంకల్పం దృఢ మైనది
- దేశానికే ఆదర్శంగా రాష్ట్రం.. చర్చకు ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లులు
- బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. చప్పట్లతో సమర్థించిన
- సీఎం రేవంత్, కాంగ్రెస్ సభ్యులు.. వ్యతిరేకంగా బీఆర్ఎస్ నినాదాలు



హైదరాబాద్, సాయి సూర్య

బడ్జెట్ అనేది కేవలం అంకెల కూర్పు మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వ ప్రాథమ్యాలకు ప్రతిబింబమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను తెలిపే ఆర్థిక పరమైన నమూనా అని పేర్కొన్నారు. శాసనసభ్యులంతా తప్పనిసరిగా సభకు హాజరు కావాలని, బడ్జెట్‌పై చర్చలో శ్రద్ధాసక్తులతో పాల్గొనాలని సూచించారు. బడ్జెట్ చర్చలు రేపటి

మిగతా 2లో



## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

ఒక నెల ఆశా, మరో నెల అంగన్‌వాడీల జీతాలు ఆపుతున్నం

కొత్త లెక్చరర్లకు నియామకపత్రాలు

- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేంవత్

- ఆదాయం లేదు.. సర్కారు నడపలేను!
- మొత్తం పైసలు ఉద్యోగులకిస్త.. ఎట్ల పంచాల్నో మీరే చెప్పుండ్రి
- మీరు సహకరించకుంటే మేము జీతాలు ఇవ్వలేం
- 6 గ్యారెంటీలు, 130 స్కీంలకు మరో 22వేల కోట్లు కావాలి

హైదరాబాద్, సాయి సూర్య

'రాష్ట్ర ఖజానా మొత్తం ఉద్యోగులకు అప్పగిస్తం.. ఎట్లా పంచాల్నో మీరే చెప్పండి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'పైసా పైసా మొత్తం లెక్క అప్పజెప్త. ఒక్క పైసా నా దగ్గర పెట్టుకోకుండా మొత్తం ప్రభుత్వ ఉద్యోగులకు అప్పజెప్త. ఆఖరికి నా నెల జీతం కూడా మీకే ఇస్త.. ఏది ఎట్ల పంచాల్నో మీరే చెప్పండి?' అంటూ ఆయన ఉద్యోగులపై అసహనం వ్యక్తంచేశారు. ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించబోమనుకుంటే జీతాలివ్వలేమని పరోక్షంగా

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ
- బిఎసి సమావేశంలో నిర్ణయం



## రాష్ట్రవ్యాప్తంగా వైకాపా యువతపోరు



2లో

ర్యాలీలు, ధర్నాలతో రాష్ట్రంలో ఆందోళన

విజయవాడలో ఉద్రిక్తంగా మారిన పోరుబాట


సంతాప సభ

తేది: 13-03-2025



నీ రూపం మా కళ్ళ ఎదుటనే ఉంది,
నీ మాటలు మాకు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి
నీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉంది,
నీవు లేవనే మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది,
నీవు మా మధ్యలేకున్నా మా అందరి మనసులు
నీ హృదయాన్ని పలకరించగలవని ఆశతో జీవిస్తున్నాము.
మమ్మల్ని వీడి ఆకస్మిక మరణం పొందిన
కీ॥శే॥ సూరేపల్లి శ్రీనివాసులు గారు
మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
మరణం: 09-03-2025
కార్యస్థలం : జర్నలిస్ట్ కాలనీ, తుర్కయంజాల్.
కుటుంబ సభ్యులు - జర్నలిస్ట్ మిత్రులు



మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా
Social Media లో గడుపుతూ ఉంటారా ...?
మీకు తెలుసా ...?
మీ వయసు 18 సంవత్సరాలు నిండినట్లయితే ...
ఇప్పుడు మీరు ఆన్లైన్ లో వర్క్ చేస్తూ నెల నెలా ...
15,000 నుంచి 20,000
సంపాదించే అవకాశం ఉంది. కంపెనీ వివరాలు, వర్క్ వివరాల కోసం వెంటనే
6305474556 నెంబర్‌కు హాయ్ అని వాట్సఅప్ చేయండి.
STUDENTS, EMPLOYEES, HOUSE WIFE`S
కూడ చేయవచ్చు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 13 మార్చి, 2025

# కోటరీ గుప్పటిట్లో జగన్

అమరావతి,మార్చి12 కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు' అని వ్యాఖ్యలు చేశారు. 'కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? అన్న విషయం తనకుకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పానని అన్నారు. . గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు.ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు. అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్‌రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్‌రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు.

## ఫీజు పోరు అని పేరు పెట్టి..
# యువత పోరుగా మార్చారు

(మొదటి పేజి (తరువాయి)

ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ అన్ని విషయాలపై చర్చకు సిద్ధం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు,
ఉద్యోగాలు, ఉపాధి కల్పనపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ బకాయిలపైనా చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఫీజు పోరు అని పేరు పెట్టి.. యువత పోరుగా పేరు మార్చడం వింతంగా ఉంది. బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు. ఒక పెద్దాయన నాతో చెప్పాడు.. ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్లగా జడ్జి ముందు బోరున ఏడ్చాడు. నాకు తల్లిదండ్రులు లేరు, నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు. ఎందుకు అమాయకుడిని తీసుకువచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు. జగన్ రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వారే పెట్టి.. వారే ధర్నాలు చేస్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.4,271 కోట్లు పెట్టి వారే ధర్నా చేస్తారు. కరెంట్ ఛార్జీలు వారే పెంచి వారే ధర్నా చేస్తారు. ఎందుకు ఫీజు రీయింబర్స్ మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టారో సమాధానం చెప్పాలి. దీనిపై చర్చకు సిద్ధం. స్వల్పకాలిక చర్చ కూడా ఉంది. అన్ని అంశాలు చర్చిద్దాం. వైసీపీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు పోయాయో చర్చిద్దామన్నారు. వైసీపీ సభ్యులు నిరసనకు దిగడంతో మండలి ఛైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

# తెలంగాణలో మండే కాలం

కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి.

ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా వైకాపా యువతపోరు



విజయవాడ,మార్చి12
ఫీజుల చెల్లింపుపై వైకాపా పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పోరుబాట పట్టింది. యువత పోరు పేరుతో అన్ని జిల్లాల్లో ధర్నలు, ర్యాలీలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో యువత పోరు పేరుతో కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ నేతలు జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, మేయర్ భాగ్యలక్ష్మి, పోతున మహేష్, గౌతమ్ రెడ్డి వైసీపీ నేతలు కలెక్టరేట్ ముట్టడికి వచ్చారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయితే బారికేడ్స్ తోసుకుని మరీ వైసీపీ నేతలు కలెక్టరేట్‌లోకి వచ్చారు. డౌన్ డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు వైసీపీ నేతలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కలెక్టరేట్ మూడు గేట్లను కూడా ఫ్యాన్ పార్టీ నేతలు ముట్టడించారు. చివరకు పోలీసులను తోసుకొని కలెక్టరేట్లోకి ప్రవేశించిన నేతలు.. కలెక్టర్ లేకపోవడంతో డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వైసీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్,

జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పేద విద్యార్థుల ఆవేదనను కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చే విధంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

ఒక ఉద్యమం లాగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలకు ముట్టడిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని.. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యార్థులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

(మొదటి పేజి (తరువాయి)

హెచ్చరించారు.బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఇంటర్ విద్యలో ఎంపికైన 1,292 మంది జూనియర్ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో ఎంపికైన 240 మంది పాలిటెక్నిక్ లెక్చరర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఒకటో తేదీన జీతాలివ్వకపోతే ఏ యజమాని మీద, ఏ ప్రభుత్వం మీద ఎందుకు విశ్వసముంటది? ఎందుకు నమ్మకంగా పనిచేస్తరు? ఔను. కొన్ని సమస్యలున్నాయి. చర్చల అనంతరం, ఆయా సమస్యలు పరిష్కారం కాలేదని ఉద్యోగులెవరైనా ప్రభుత్వానికి సహకరించబోమని అనుకుంటే మన పరిస్థితి ఇంకా దిగజారిపోయి, నెలనెల జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది' అని హెచ్చరించారు.'ఈ నెల జీతాలివ్వలేని పరిస్థితి ఉంటే రిజర్వ్‌బ్యాంక్‌లో తలతాకట్టుపెట్టి 4వేల కోట్లు తెచ్చి జీతభత్యాలిచ్చాం. మీరేమో డీఏలు, కరువుభత్యాలు అడుగుతున్నరు' అని వ్యాఖ్యానించారు. ఆదాయం సరిపోక, జీతాలు, బిల్లులు పెండింగ్‌లో పెడుతున్నామని, ఓనెల ఆశ వర్కర్ల జీతాలు, మరో నెల అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు, షాదీముబారక్, కల్యాణలక్ష్మిలు పెండింగ్‌లో పెట్టి రొటేషన్ చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని చెప్పారు.

పథకాలకు మరో 22 వేల కోట్లు కావాలె
ఆరు గ్యారెంటీలు, 130 సంక్షేమ పథకాలు అమలుచేయాలంటే ఇప్పుడున్న నెలసరి ఆదాయానికి అదనంగా మరో రూ.22 వేల కోట్లు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ఇప్పుడు నెలకు మిగిలే రూ.5వేల కోట్లతో సర్కారును నడపలేకతున్నామని చెప్పారు. 'ఆర్థిక పరిస్థితిపై నేను ఎన్నాళ్లు అబద్ధాలు చెప్పాలె. అందుకే వాస్తవాలు చెప్తున్న' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతినెలా రూ.22 వేల కోట్లు అవసరం కాగా, వివిధ మార్గాల ద్వారా రూ.18 వేల కోట్ల నుంచి రూ.18, 500 కోట్ల ఆదాయమే సమకూరుతున్నది. దీంట్లో ఉద్యోగుల




జీతభత్యాలకు, పెన్షనర్లకు, అన్నీకలిపి రూ.13 వేల కోట్లు పోతే, మిగిలేది రూ.5 వేల కోట్లే. ఎస్-ఎల్‌బీసీ కూలిపోయింది. కాళేశ్వరం ఆగిపోయింది. రీజినల్ రింగ్ రోడ్డు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇవన్నీ ఇందులో నుంచే తీసి కట్టాలి. రూ.42 వేల కోట్ల బకాయిలున్నా యి. రూ.8 వేల కోట్లు కాంట్రాక్టర్ల బిల్లులు కట్టాలి. ఇవేకాకుండా వివిధ పథకాలకు రూ.22 వేల కోట్లు కావాల్సి ఉన్నది. పరిస్థితి ని అంతా అర్థం చేసుకోవాలి' అని కోరారు.

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

(మొదటి పేజి (తరువాయి)

విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్.మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి.

వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

# అసెంబ్లీకి సభ్యులందరూ రావాలి..
# బడ్జెట్‌పై చర్చలో పాలుపంచుకోవాలి



(మొదటి పేజి (తరువాయి)

ఆర్థిక ఇబ్బందులను నివారిస్తాయని,
కొన్నిసార్లు అంకెలు భయపెట్టినప్పటికీ.. ప్రతీ కేటాయింపు వెనుక ప్రజల ఆకాంక్షలు ఉన్నాయనేది గుర్తించాలని అన్నారు. బుధవారం శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. 33 నిమిషాలపాటు 66 అంశాలపై బడ్జెట్ ప్రసంగం కొనసాగింది. గవర్నర్ ప్రసంగిస్తూ.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు మరింత ఉజ్వలం కాబోతోందన్నారు. ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞానం, సామాజిక న్యాయంలో రాష్ట్రం అగ్రగామిగా నిలవనుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిలా ఉండే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికీ అభివృద్ధి ఫలాలు అందేలా భవిష్యత్తును రూపొందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. యువ, డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వ సంకల్పం దృఢ మైనదని అన్నారు.

ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు..
రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాది కాలంలోనే 55 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ అన్నారు. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా రాష్ట్రానికి హెూదా కల్పించడానికి, ప్రపంచ స్థాయి అథ్లెట్లను తయారు చేయడానికి యంగ్ ఇండి యా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీని, యువతకు సాధికారత కల్పించడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సివిల్ సర్వీసు ఆశావహులకు రూ.లక్ష సాయం అందిస్తున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా సాధించడానికి ట్రైబ్యునల్‌లో బలమైన వాదలను వినిపిస్తున్నామని తెలిపారు. రైతులకు ఆసరాగా ఉండేందుకు వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ కింద మొత్తం రూ.1,206.44 కోట్లను అందించామన్నారు. రూ.2 లక్షల దాకా పంట రుణమాఫీ కింద 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616.89 కోట్లు అందించామని చెప్పారు. ఇక ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీని దేశంలోనే తొలి నెట్ జీరో సిటీగా మార్చడానికి 7 మండలాలు, 56 గ్రామాల్లోని 765 చదరపు కి లోమీటర్ల విస్తీర్ణంతో అథారిటీని ఏర్పాటు చేశామని ప్రకటించారు. 2029-30 నాటికి రాష్ట్రంలో 6 వేల ఎలక్ట్రిక్ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. జౌళి పరిశ్రమను పటిష్ఠపరచడానికి మరమగ్గాలు, నేతకార్మికుల అభ్యున్నతి కోసం వేములవాడలో రూ.50 కోట్లతో యార్న్ డిపోను ఏర్పాటు చేశామని తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు అందిస్తున్నట్లు తెలిపారు.

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్,మార్చి12 తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి.

# ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ కొనసాగింపు

### మరో ఆరు నెలలు పొడగించిన ప్రభుత్వం



సీతారామాంజనేయులు | కాంతిరాణా తాతా | విశాల్ గున్ని

అమరావతి,మార్చి12 ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని గతంలో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు ముగియడంతో సస్పెన్షన్‌ను సెప్టెంబరు 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో ఈ ముగ్గురిపై పలు అభియోగాలున్నాయి. ముగ్గురూ అఖిలభారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 13
మార్చి 2025

# ఎస్సీ, ఎస్టీ కమిషనర్ లను ఘనంగా సన్మానించిన

## – కురుపాటి గణేష్



చండూర్ మార్చి 12 (సూర్య టుడే): తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని, తెలంగాణ ఎస్సీ కమిషన్ మెంబర్ జిల్లా శంకర్ ని, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.

# గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టం దగ్నం చేశారు





చండూర్ మార్చి 12 (సూర్య టుడే): చండూరు మండలం కొండాపూర్ గ్రామంలో గడ్డం శంకరయ్య పశువుల కొట్టం మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో పశువుల కొట్టం గుర్తుతెలియని వ్యక్తులు దగ్నం చేయడం జరిగింది. ఈ పశువుల కొట్టంలో వ్యవసాయపు పనిముట్లు మరియు ఎద్దుల బండి ఇతర పనిముట్లు మరియు గడ్డివాము దగ్ధం కావడం జరిగింది. గ్రామ ప్రజల సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం ఈ వ్యవసాయ పనిముట్ల అంచనా విలువ దాదాపుగా 1,50,000 ఉంటుంది అన్నారు. స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వగా తహసిల్దార్ ఆదేశాల మేరకు గిర్దవర్ వచ్చి పంచనామా నిర్వహించారు అని తెలిపారు..

# బడ్జెట్ సమావేశాలలో విద్య, యువజన రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించాలి




చండూర్ మార్చి 12 (సూర్య టుడే): చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి కి ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమొరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి, యువజన రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించాలని అన్నారు. మౌలిక సదుపాయాలు లేక రోజురోజుకు ప్రభుత్వ విద్యా రంగం బలహీన పడుతుందనిఅధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యువత సరైన నైపుణ్యం లేక ఉపాధి అవకాశాలు అందుకోలేకపోతున్నారని నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉద్యోగాలకు అర్హత గల నైపుణ్యాన్ని అందించాలని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి, యువజన రంగానికి నిధులు కేటాయించి భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఆర్డిఓ కి మెమొరండం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు దోనూరి శ్రావణ్, పోలేపల్లి మల్లేష్, బాలెం సాయి చరణ్, కక్కిరేణి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపటేల్ గూడలో పశు వైద్యశిబిరం



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 12 ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్ గూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ అద్వర్యంలో పశు వైద్య, గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్విహించారు. 49 పశువులకు గర్భకోశవ్యాధులు ఉద్యలు చికిత్స, 30 పశువులకు సాదరణ వ్యాదులకు చికిత్స,70 పశువులకు నట్టల నివారణ మందులు, 25 పశువులకు ఎదకు రావడానికి చికిత్స 105 పశువులకు ముద్ద చర్మవ్యాది టీకాలు ఇవ్వబడినది. ఈ కార్యక్రమంలో వెల్మినేడు పశు విద్యాదికారి డాక్టర్ వై. అనందరెడ్డి, గొపాల మిత్రులు, జగన్, సతీష్, వెంకట్ రెడ్డి, సురేందర్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# కొరటికల్, శిర్దపల్లి రోడ్డు త్వరగా పూర్తి చేయాలి

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే నత్త నడకగా సాగుతున్న రోడ్డు పనులు:

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

చండూర్ మార్చి 12 (సూర్య టుడే):కొరటికల్, శిర్దపల్లి రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే ఈ రోడ్డు పనులు నత్త నడకగా సాగుతున్నాయని, ఈ రోడ్డు ను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని శిర్దపల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోడ్డు ను రెండు సార్లు శంకుస్థాపన చేసి రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని, ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తమ ఆవేదనను సిపిఎం నాయకులకు వెలిబుచ్చారు. గతంలో ఈ గ్రామానికి బస్సు వచ్చేదని, కరోనా కారణంగా ఆర్టీసీ బస్సు బంద్ చేశారని గ్రామ ప్రజలు సర్వే బృందానికి తెలియజేశారని ఆయన అన్నారు. ఉదయం నల్లగొండ నుండి వయా గూడపూర్, కొరటికల్, శిర్దపల్లికి ఉదయం 8 గంటలకు చేరుకునే విధంగా చండూరుకు, అదేవిధంగాచండూరు నుండి శిర్దపల్లి, కొరటికల్, గూడపూర్, నల్లగొండకు పోయే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రామానికి చుట్టు పక్కల ప్రాంతాలైన సోలిపురం, తాస్కాని గూడెం, బోడంగిపర్తి, దుబ్బకాల్వ, ఈ గ్రామాలకు బీటీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ గ్రామంలో సుమారుగా పింఛన్ల కోసం 60 మంది, రేషన్ కార్డుల కోసం120 మంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం 120 మంది దరఖాస్తు చేసుకున్నట్లు,ఇందులో భూమిలేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అదే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమం కు మంచి స్పందన వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొరటికల్, శిర్దపల్లి, తాస్కాని గూడెం రోడ్డు మరమ్మతు పనులుత్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రజలు ప్రభుత్వానికి పెట్టుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, గ్రామ ప్రజలురామ్ రెడ్డి, చంద్రారెడ్డి, లింగస్వామి, రామస్వామి, నిర్మల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.




# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలిఎస్.ఎఫ్.ఐ

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 12 మార్చ్ 2025తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు విడుదల కానీ స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్రంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి,

విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి. %వాఖీ× %కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యా రంగానికి 30% శాతం నిధులు కేటాయించాలి కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉందని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల రోడ్లపాలైనారని ప్రభుత్వం పై విమర్శించారు. గత 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపింది, ఇప్పటివరకు 8300,కోట్లు పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల, చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని కనీసం ప్రకటన చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్య శాఖ మంత్రిని కూడా ఇప్పటి వరకు నియమిం చలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే ఎంపీ లను అడ్డుకుంటమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



రాష్ట్రంలో మందుబాబులకు అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ నాయకులూ జోనలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్ సాయి రామ్ శరత్ పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు అసెంబ్లీ లో చర్చ జరిపి పరిష్కరించాలి

## రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న.

మంచాల, సూర్యాపేట న్యూస్ ప్రతినిధి మార్చి 12 తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల పెండింగ్ బిల్లుల గురించి అసెంబ్లీ లో చర్చకు తీసుకొచ్చి పరిష్కారం చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాల గురించి అసెంబ్లీ లో చర్చకు తీసుకొచ్చి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని నేడు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న, సీఐట ీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు బిల్లులు, వేతనాలు రాక కార్మికులు అనేక ఇబ్బందు లపాలవు తున్నారని అన్నారు. ఆరు నెలల నుండి బిల్లులు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. పెండిం గ్ బిల్లులు వేతనాల కోసం ధర్నాలు చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే అధికారం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచినా బిల్లులు వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తానని చెప్పారు. ఇప్పటికీ 15 నెలల కాలం




అవుతున్న వాటి గురించి మాట్లాడడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు వేతనాల గురించి తమ పార్టీ ఇచ్చిన హామీల నిలపెట్టుకునెలా ఎమ్మెల్యేలు అసెంబ్లీ లో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యా హ్న భోజన పథకం కార్మికులు నవనీత,స్వరూప, మంజుల,స్వరూప,మంగమ్మ, అనిత,రాధ, బాలమని,అనిత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 12 చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు కొడుదుటి లక్ష్మణ్ ఆధ్వర్య ంలో, ఎస్సీ రిజర్వేషన్లను బుధవారం నుండి జరిగే అసెంబ్లీలో సమావేశాలల్లో 9 శాతం నుండి, 11 శాతం రిజర్వేషన్లు పెంచి వెంటనే వర్గీకరణను,అమలు చేయాలని చింతపల్లి మండల కేంద్రంలో రిలే నిరా హార దీక్షలను బంజారా సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ బాల్ సింగ్ (ధైర్యపురి తండా మాజీ సర్పంచ్),రెడ్డి ఐక్యవేదిక చింతపల్లి మండల అధ్యక్షులు పున్ రెడ్డి అశోక్ రెడ్డి (నసర్లపల్లి) పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, రాష్ట్ర నాయకులు, ఎర్ర జగన్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర కాన్షీరాం యువసేన అధ్యక్షులు బావండ్లపల్లి చెన్నయ్య మాదిగ, ఎమ్మార్పీ ఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి ఆరెకంటి యాదగిరి మాదిగా,మరియు కొడుదూటి జంగయ్య మాదిగ, కొడుదుటి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి నరసింహ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల కాశీ మాదిగ, ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు నల్ల శ్రీకాంత్ మాదిగ, నల్ల వెంకటయ్య మాదిగ, చింతపల్లి ఆర్ పి ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఊరే భాస్కర్ మాదిగ, ఆరెకంటి వెంకటయ్య మాదిగ, పేర్ల జంగయ్య మాదిగ, వైపాక జంగయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి వీరమింపచేస్తున్న చేస్తున్న విహెచ్పిహెచ్ రాష్ట్ర నాయకుడు, చింతపల్లి పాత్రికేయుడు చీమల వెంకటేష్.




సాయి సూర్య తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
గురువారం 13 మార్చి 2025

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### పైలెట్ ప్రాజెక్ట్ మక్తగూడ గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

కొత్తూరు, సూర్య టుడే (మార్చి 12) బీనిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. కొత్తూరు మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండా,మక్తగూడ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు 20. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వ హించారు అనంతరం గుణపంతో మట్టిని తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.





ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, ఎంపీడీవో అరుంధతి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్,బోకుల రాజు,ఓబిసి సెల్ చైర్మన్ వడ్డే శేఖర్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,శ్రీరాములు,శ్రీను,సిద్దు గౌడ్,శం కర్, లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయు) కమిటీని రద్దు చేయాలి

**ఏకపక్షంగా కమిటీని వేయడం అన్యాయం**

**రాష్ట్ర కమిటీని పక్కదారి పట్టించిన శ్రీకాంత్ రెడ్డి.**

**మాజీ మంత్రి పీఆర్వోను జిల్లా అధ్యక్షుడిగా చేయడం సిగ్గుచేటు.**

**పదవి, మార్పు ఎజెండాగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభ.**

**కమిటీ రద్దు చేయకపోతే ప్రత్యామ్నయం చూసుకుంటాం.**

**రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్.**



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే ప్రతినిధి, మార్చి 12: ఓ మాజీ మంత్రి పీఆర్వోను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సిగ్గుచేటని, జిల్లా టీయూడబ్ల్యూజే నూతన కమిటీని పునః పరిశీలించి వెంటనే రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్ లు రాష్ట్ర కమిటీకి సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే సంఘానికి చెందిన జిల్లా జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ జర్నలిస్టు రఘుపతి మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభ ఏకపక్షంగా, నియంతృత్వ పోకడలతో జరిగిందని విమర్శించారు. ఒకే వర్గానికి పెద్దపేట వేస్తూ ఒక ప్రాంతానికి, మరికొంత మంది జర్నలిస్టు నాయకుల అనుచరులకు పదవులు కట్టబెడుతూ అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి పీఆర్వో సలీంను నూతన కమిటి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సిగ్గుచేటన్నారు. ఎంతోమంది జర్నలిస్టులు దీనిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గతంలో అప్పటి ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేఖ కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా తాము స్పందించామని, రాష్ట్ర స్థాయి నాయకులు దేవులపల్లి అమర్, విరాహత్ అలీ, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి లాంటి నాయకుల పిలుపుకు శిరసావహించి ఎన్నో కార్యక్రమాలలో పాలు పంచుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నో కష్ట నష్టాలను జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఖుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, తాండూరు, రాజేంద్రనగర్, చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, ఎల్బీనగర్ తదితర నియోజకవర్గాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ రెడ్డిని సుదీర్ఘంగా పదేళ్లపాటు జిల్లా అధ్యక్షునిగా నియమించినప్పటికీ తాము సహకరించామని అంతకుముందు వెంకట్ రెడ్డికి కూడా సహకరించామని ఇప్పుడు మరోసారి ఓసి వర్గానికి చెందిన సలీం ఏకపక్షంగా రాత్రిపూట ఎన్నుకున్నారని, సీనియర్ జర్నలిస్టుల సూచనలు సలహాలు తీసుకోకుండా నియమించడం సబబు కాదన్నారు. శ్రీకాంత్ రెడ్డి నియంతృత్వ పోకడలతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులను గ్రూపులుగా విభజించి పాలించారని, వాస్తవాలు తెలియకుండా రాష్ట్రస్థాయి నాయకులను పక్కదారి కూడా పట్టించారని విమర్శించారు. శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులకు, తనకు తాబేదార్లుగా ఉన్న వారిని సంఘంలో నియమించుకొని తన వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉన్న వారిని కమిటీ పదవుల్లో నియమించారని తీవ్రంగా ఆరోపించారు. యూనియన్ లో ఏళ్ల తరబడి పనిచేసిన సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సత్కారాలు లేకుండా నిన్న మొన్న ఈ రంగంలో అడుగుపెట్టిన వారిని కూడా అందలమెక్కించి సన్మానాలు చేయడం విడ్డూరంగా ఉందని, ఎంతో మంది జర్నలిస్టులు దీనికి బాధపడ్డారన్నారు. శ్రీకాంత్ రెడ్డి స్వార్థ బుద్ధితో ఆయనకు అనుకూలంగా ఉన్న ఓ మాజీ మంత్రి పీఆర్వోగా పనిచేసిన సలీం అనే వ్యక్తిని నేడు అధ్యక్షుడిగా నియమించడం తగదన్నారు. నిన్న జరిగిన మహాసభలో నూతన కమిటీ విషయంలో వాయిదా వేస్తున్నట్లు చెప్పిన రాష్ట్ర నాయకులు రాత్రికి రాత్రే తమకు అనుకూలంగా ఉన్నవారిని కమిటీలో వేయడం సిగ్గుచేటన్నారు. దీనివల్ల యూనియన్ కు చెడ్డ పేరు వచ్చిందని అన్నారు. దేవులపల్లి అమర్, విరాహత్ అలీలు ఈ కమిటీ ఎర్పాటు పట్ల పునఃపరిశీలన చేసుకోవాలని, ఈ కమిటీని రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే మెజార్టీ జర్నలిస్టులు ప్రత్యామ్నాయ పరిస్థితులు చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ఇది మహాసభగా భావించడం లేదు – సీనియర్ జర్నలిస్టు గణేష్**

శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా మహాసభను తాము ఓ జర్నలిస్టు మహాసభగా గుర్తించడం లేదని సీనియర్ జర్నలిస్టు గణేష్ వ్యాఖ్యానించారు. కేవలం పదవి, మార్పు ఎజెండాతో సభను నిర్వహించారని విమర్శలు గుప్పించారు. జిల్లా మహాసభల సందర్భంగా కార్యవర్గంలోని సభ్యులకు సరిగ్గా ఆహ్వానాలు కుడా లేవని ఆరోపించారు. పగలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, రాత్రి కమిటీలను వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. టీయూడబ్యూజేలో ఏనాడు చర్చలు ఉండవని, సమన్యాయం అందరి పట్ల ఉండదని అంతా ఏకపక్షంగానే జరుపుకుంటారని ఆరోపించారు. అనైతికంగా వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా కొందరు ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీనియర్లను పట్టించుకోరని అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ ంలో ఎంతో మంది నాయకులకు తమ సమస్యలు విన్నవించామని, వారికి మీడియా పరంగా సహకరించామని, సీఎం నుండి ఎమ్మెల్యేల దాకా తాము సహకరించినందుకు ప్రభుత్వం ఏర్పాటయ్యి ందని, కనీసం జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మంత్రులను, ఎమ్మెల్యేలను ఎవరినీ కూడా మహాసభకు ఆహ్వానించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలకు మహాసభ ద్వారా ప్రజా ప్రతినిధులు వచ్చి ఉంటే పరిష్కారం దొరికేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిశ సురేష్, చంద్ర శేఖర్, రాచల్లపల్లి నర్సింహ్మా, దరువుల శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని లే అవుట్ల కు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం

చండూర్ మార్చి 12 (సూర్య టుడే): చండూరు పురపాలక ప్రజలకు మరియు ప్లాట్ల యజమానులకు తెలియజేయునది ఏమనగా 2020 సంవత్సరములో 1000 రూపాయలు చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు అనుమతి లేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరం మార్చి 31 వరకు ఈ సదవకాశాన్ని కల్పించింది. అనుమతి లేని లే అవుట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కాని వాటిని కూడా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్చేసుకోవచ్చు.

31.03.2025 లోపు ఎల్ ఆర్ ఎస్ ఫీజు చెల్లించేవారికీ 25% రాయితీ కూడా ప్రకటించింది. కావున ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనగలరని తెలియజేయనైనది. ఫీజు మీకు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలలో కానీ చండూరు మున్సిపల్ కార్యాల



యంలో కానీ చెల్లించవొచ్చు.

# నూతనంగా చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆదిరెడ్డి

చండూర్ మార్చి 12 (సూర్య టుడే): హైదరాబాదు కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న ఆదిరెడ్డి బదిలీపై బుధవారం రోజు నూతనంగా చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్య బదిలీపై హైదరాబాదు కమిషనరేట్ కు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆదిరెడ్డి కి చండూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, పోలీస్ సిబ్బంది, ఉన్నతాధికారులు, వివిధ పార్టీల నాయకులు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




# మిద్దెల జితేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యాచారం కాంగ్రెస్ శ్రేణులు




యాచారం సూర్య న్యూస్ (మార్చి 12):. తెలంగాణ రాష్ట్ర గాంధీభవన్ లో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ని , రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు తో పాటు యాచారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కునరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు సన్నాయిల శ్యాంసుందర్, సేవాదళ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అనుమండ్ల ఆనంద కిషోర్, యాచారం మండల సేవాదళ్ అధ్యక్షుడు పూజారి రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందేలా చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యత అని గుర్తు చేశారు.

# జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన

## రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి

### – ఆర్ధికసాయం అందజేత

తుర్కయంజాల్– సూర్య టుడే: ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవడానికి అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించినవారిలోటీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ నేతలు కుంట గోపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కంబాలపల్లి ధన్ రాజ్, మర్రి మహేందర్ రెడ్డి, సామ భీంరెడ్డి, నారని శేఖర్ గౌడ్, బొగ్గు శ్రీను, గుడ్ల అర్జున్, బీజేపీ నాయకులు కందాల బలదేవ రెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# శ్రీనివాస్ కుటుంబానికి ఆర్ధికసాయం




తుర్కయంజాల్– సూర్య టుడే:ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. తుర్కయంజాల్ లోని నివాసంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను లక్ష్మారెడ్డి పరామర్శించారు. తాము ఉన్నామని వారికి భరోసా కల్పించారు. ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు.

# పల్లెలకు రహదారులే ముఖ్యం

## గంట్లవెల్లి గ్రామ యువకులుఎమ్మెల్యేకు అభినందనలు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ( మార్చి 12): ఫరూక్ నగర్ మండల పరిధిలోని కమ్మదానం గ్రామం నుంచి శేరిగూడ బిటి డబుల్ రోడ్డు ప్రారంభం అయినందున షాద్ నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారికి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాత్రి బాలరాజు గౌడ్ , ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి గ్రామ పెద్దలు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపాడం జరిగింది, ఈ కార్యక్రమంలో,గంట్ల వెల్లి కరొళ్ల యాదయ్య, గంట్ల వెల్లి మాజీ డ్యూటీ సర్పంచ్ మూడవత్ భాస్కర్,మధురాపూర్ మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, బండి శ్రీనివాస్ ముదిరాజ్,గంట్ల వెల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి బాలరాజు, ఎంబడి అనిల్ కుమార్ యాదవ్, చారగొండ నరసింహులు, చారకొండా యాదయ్య, ఎర్రోళ్ల జంగయ్య, చారకొండా కృష్ణ, వసీమ్ అక్రమ్, హరికృష్ణ యాదవ్, సిరిగిరి ఆంజనేయులు, అబ్దుల్ సామీ, ఎడ్ల రమేష్, కావాలి శ్రీశైలం యాదవ్, కర్రోళ్ల మహేందర్, సాజిద్ తదితరులు పాలుగోన్నారు.

# అసెంబ్లీ సమావేశం సందర్భంగా,ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను,అదుపులోకి తీసుకున్న పోలీసులు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 12): అసెంబ్లీ సమావేశం బుధవా రం నుండి మొదలు కావడ ంతో ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీకి వెళ్లే ప్రజాప్రతినిధు లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని ఉద్దేశంతో పోలీసులు ముందు జాగ్రత తో గ్రామాలలో మండలాలలో ప్రతి పక్ష పార్టీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని నిఘా ఉంచారు. కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డిగూడెం మాజీ సర్పం చ్ విష్ణు వర్ధన్ రెడ్డి నీ ముందస్తు అరెస్ట్ చేసి , మరికొందరి నాయకుల కదలికల ను పోలీసు వర్గాలు పర్యవేస్తున్నట్లు తెలిసింది..

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతి నిధి మార్చి 12 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దండుమైలారం గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించసారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదు. ఉచిత బస్సు మినహా మిగతా హామీలు అమలు కావడంలో పూర్తి నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. గ్యాస్ సబ్సిడీకి గ్యారెంటీ లేదన్నారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి లింకు చేయడం సరైనది కాదు. నూతన రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామని ప్రచారం తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. ఒకపక్క ఎండలతో పంటలు ఎండుతున్న ఇప్పటికీ రైతు భరోసా రైతులకు ఇవ్వడం లేదు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్న మహిళా సాధికారిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2007లో దండుమైలారంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 70 మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన ఇప్పటికి ఇంటి స్థలం చూపించలేదని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరిస్తుందని అన్నారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లింగస్వామి, కాకి రమేష్ పాల్గొన్నారు.
న్యూస్ ఓవర్

# బీసీ సేన యుద్ధానికి సిద్ధం కావాలి

## నేడు కేశంపేట మండల కమిటీ ఏర్పాటు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 12) : కేశంపేట మండల కమిటీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా బుధవారం షాద్ నగర్ బీసీ సేన నియోజక వర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం మండలంలో ఉన్న బీసీ నాయకులంతా తొమ్మిదిరేకుల గ్రామంలో 9:00 గంటలకు రావాలని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భూమి మీద ఎవరు ఎదిగినా, ఏ రాజకీయ పార్టీలు మనుగడ పొందిన,అందులో బీసీల పాత్ర కీలకమైనది అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కష్టానికి, మన ధైర్యానికి, మన అహర్నిశ శ్రమకు తగిన గుర్తింపు, హక్కులు, భాగస్వామ్యం మనకు అందిందా? అని ప్రశ్నించారు. అందుకే, బీసీ సేన ఇక మౌనంగా ఉండబోదు, ముందుకు సాగాలి, పోరాడాలి, న్యాయం సాధించాలి,రేపటి నుండి బీసీ సేన కొత్త దిశగా అడుగులు వేస్తుంది అని అన్నారు. మండల స్థాయి కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామం నుంచి రాష్ట్రం ముఖ్యమంత్రి కుర్చీ వరకు మన శక్తిని పెంచుకోవాలి, అని తెలిపారు.

రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, విద్యలో, వ్యాపారంలోప్రతి ఒక్క రంగంలో మనం ఆధిపత్యాన్ని పెంచుకోవాలి,బీసీ సమాజానికి ఎదురైన అన్యాయాలను ఎదుర్కొని, మన భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకునే సమయం వచ్చింది అని అన్నారు. కేవలం ఓటు బ్యాంకులుగా కాకుండా, నీతిగా, ధైర్యంగా, శక్తివంతమైన రాజకీయ శక్తిగా ఎదగాలి,ఈ రోజు మనమందరం ఒకటిగా ఐక్యమవుదాం.

బీసీ హక్కుల కోసం న్యాయబద్ధమైన పోరాటం చేద్దాం, సేన సిద్ధంగా ఉంది,మీరు రెడీనా అంటూ ? వారు మాట్లాడుతూ కార్యకర్త లలో ఉత్సాహం నిపండం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ నియోజకవర్గం బిసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల్ బి సి సేన అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ షాద్నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత షాద్నగర్ టౌన్ బీసీ సేన ఉపాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ షాద్ నగర్ టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, నీళ్ల రవీందర్ గౌడ్ శ్రీనివాసులు , చందు తదితరులు పాల్గొన్నారు.

# దవలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

అమరావతి,మార్చి12ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు.

పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు. రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు.

పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమరావతిలో ప్రపంచస్థాయిలో టీచర్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నా మన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీనియారిటీ జాబితాను ప్రకటించామని, జాబితాపై అభ్యం తరాలు తీసుకున్న తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తామని, డీఎస్సీ నోటిఫికేషన్ తప్పకుండా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాదిలోపే ఉపాధ్యాయులను నియమించే బాధ్యత తీసుకుంటామన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం పేరు మార్పుపై విద్యార్థి సంఘాల హెచ్చరిక

డిచ్‌పల్లి, మార్చి 12: నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తుండడంపై విద్యార్థి, ఉద్యమ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో తెలంగాణ పేరిట ఉన్న ఏకైక యూనివర్సిటీకి ఈశ్వరీబాయి పేరు పెట్టాలని ప్రతిపాదిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రేవంత్ ప్రభుత్వం తక్షణమే ప్రయత్నాలను విరమించుకోవాలని లేకపోతే భారీ ఉద్యమం తప్పదని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి. బీఆర్ఎస్వీ, ఏబీవీపీ,ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ తదితర సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి.
ఉమ్మడి రాష్ట్రంలోనే 'తెలంగాణ'గా..ఉమ్మడి రాష్ట్రంలో 2006లో ఏర్పాటైన యూనివర్సిటీకి అప్పట్లోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అని పేరు పెట్టారు. స్వరాష్ట్ర కల సాకారమై దశాబ్ద కాలం గడిచిన తర్వాత ఇప్పుడు రేవంత్ సర్కారు 'తెలంగాణ' పదమే లేకుండా చేసే చర్యలకు పూనుకోవడం విమర్శలకు తావిస్తున్నది. తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చడమంటే రాష్ట్రాన్ని అవమానించడమేనని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఈశ్వరీబాయి అంటే అందరికీ గౌరవమేనని, కానీ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ కొట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే పోరాటాలు తప్పవని హెచ్చరిస్తున్నాయి.
రేవంత్ సర్కారు దిష్టిబొమ్మ దహనంతెలంగాణ యూనివర్సిటీ పేరు మార్పుపై నిరసన వ్యక్తంచేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీలో రేవంత్ సర్కారు దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్పుపై వచ్చిన నివేదికను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వీసీ యాదగిరిరావుకు వినతిపత్రం సమర్పించారు. ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని, అలాంటి తెలంగాణకు ప్రతీకగా ఉన్న విశ్వవిద్యాలయ పేరు మార్చాలనుకోవడం



సరికాదని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అమృత్‌చారి అన్నారు. వర్సిటీకి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గీతారెడ్డి తల్లి ఈశ్వరీబాయి పేరు పెట్టాలని ప్రతిపాదించటం దురదృష్టకరమన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోనూ నిరసనలు చేపట్టారు. తెలంగాణ పేరు కొనసాగించాలని కోరుతూ వీసీ యాదగిరిరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంతో చరిత్ర కలిగిన వర్సిటీ పేరు మార్చటమంటే ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడమే అవుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ విమర్శించారు.

# సభాపతి నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ..

హైదరాబాద్, మార్చి 12: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లపై సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు చేరినట్టు సమాచారం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఈ నెల 4న విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. స్పీకర్‌కు నోటీసులు జారీచేస్తామని పేర్కొన్న సంగతి తెలిసిందే.ఆ నోటీసులను నేరుగా తామే ఇస్తామని, హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా అందజేస్తామని, పిటిషనర్లు కూడా నేరుగా కలిసి ఇవ్వొచ్చని ధర్మాసనం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులు స్పీకర్‌కు చేరినట్టు తెలిసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎన్ని రోజుల్లోగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ నోటీసులకు ఈ నెల 25 లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఆందోళన మొదలైనట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. సుప్రీంకోర్టు నుంచి తొలిసారి స్పీకర్‌కు నేరుగా నోటీసులు రావడంతో ఆయన ఎలా స్పందిస్తారనే విషయం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన న్యాయనిపుణులతో సంప్రదించి, కోర్టుకు సమాధానం ఇవ్వనున్నట్టు తెలిసింది. కాగా, సుప్రీంకోర్టు



నోటీసులపై శాసనసభ కార్యదర్శిని, ఆయన కార్యాలయాన్ని 'నమస్తే తెలంగాణ' సంప్రదించగా.. ఎలాంటి సమాధానం రాలేదు.

# సంపాదకీయం

## మోడీకి ప్రత్యమ్నాయం ఏదీ!!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు.

ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి.

కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి.

అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.


# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

## ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న రైతు



నిజామాబాద్,మార్చి12జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బల్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుం టున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్దతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు. జిల్లాలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టుతో పాటు గుత్ప, అలీసాగర్, లక్ష్మి కాల్వల కింద వరి ఎక్కువగా సాగు చేశారు. వీటితో పాటు రామడుగు రిజర్వాయర్ కింద వరి వేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల ఆయకట్టులేని ప్రాంతాల్లో బోర్ల కింద వరిసాగు కొనసాగించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా ధాన్యాన్ని అమ్ముకునేవిధంగా ఎక్కువ మొత్తంలో సన్న రకాలను వేశారు.

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు




In 1930, Mahatma Gandhi led a historic 24-day march from Sabarmati Ashram to Dandi, a village on the Arabian Sea, against the British Govt's unfair Salt Tax.

## స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం

గాంధీనగర్,మార్చి12 సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది. మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది. ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷-ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చ్కు ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు. అప్పుడు గాంధీ సహచరుడు, స్నేహితుడు కాకా కలేల్కర్ మహాత్మునికి ఊతమిచ్చేందుకు ఒక కర్ర అవసరమని భావించారు. గాంధీ సాగించే అంత సుదీర్ఘ నడకలో ఆ కర్ర ఉపయోగకరంగా ఉండవచ్చునుకున్నారు. ఈ ఊతకర్రను తీసుకుని గాంధీ 24 రోజుల పాటు ప్రతిరోజూ పది మైళ్లు నడిచేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఊతకర్రకు అంత ప్రాధాన్యత ఏర్పడింది. కాగా గాంధీ తన జీవితంలో అనేక ఊతకర్రలను ఉపయోగించారు. అయితే ఆయన దండి మార్చ్ ఉపయోగించిన ఊతకర్ర ఆ ఉద్యమానికి ప్రతీకగా మారింది. ఇది గాంధీ ఊతకర్రగా ప్రసిద్ధి చెందింది. ఈ కర్ర బలంగా ఉంటుంది. 54 అంగుళాల ఎత్తు కలిగిన వెదురు కర్ర ఇది. ఈ ప్రత్యేకమైన వెదురు కర్ణాటక తీర ప్రాంతంలోని మల్నాడులో మాత్రమే పెరుగుతుంది. 1948 జనవరి 30వ తేదీ వరకు అంటే గాంధీ హత్యకు గురయ్యే వరకు ఈ ఊతకర్ర గాంధీ దగ్గరే ఉంది. ప్రస్తుతం ఈ ఊతకర్ర న్యూఢిల్లీలోని రాజాఘాట్లో ఉన్న నేషనల్ గాంధీ మ్యూజియంలో ఉంది...

# కాలం భగవత్ స్వరూపం ( ఆధ్యాత్మిక చింతన )



తిరుమల,మార్చి12:కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ రామాయణంలో కాలం గురించి చెబుతూ...'కాలోహి దురతి క్రమః' అంటారు వాల్మీకి మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం... లోకంలోఎవరికీ సాధ్య పడదని. సాధారణ సిద్ధాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే. కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
గురువారం 13
మార్చి 2025




# యూజర్లకు యాపిల్ హెచ్చరిక!



ఫోన్ల యందు యాపిల్ ఫోన్లు వేరయా.. అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే వాటికున్న క్రేజ్ అలాంటిది. ఐఫోన్లకు అంత క్రేజ్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటిలో సెక్యూరిటీ మొదటి స్థానంలో ఉంటుంది. యాపిల్ వస్తువులు వాడే వారి డేటాకు ఎలాంటి భయం లేదని కంపెనీ తెగ ప్రచారం చేస్తూ ఉంటుంది.ఫోన్ల యందు యాపిల్ ఫోన్లు వేరయా.. అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే వాటికున్న క్రేజ్ అలాంటిది. ఐఫోన్లకు అంత క్రేజ్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటిలో సెక్యూరిటీ మొదటి స్థానంలో ఉంటుంది. యాపిల్ వస్తువులు వాడే వారి డేటాకు ఎలాంటి భయం లేదని కంపెనీ తెగ ప్రచారం చేస్తూ ఉంటుంది.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలు..

- ఎయిర్‌టెల్‌తో స్పేస్‌ఎక్స్ జట్టు
-రిలయన్స్ జియోకు గట్టి పోటీ!!

న్యూఢిల్లీ: భారత్‌లోని తన కస్టమర్లకు స్టార్‌లింక్ హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు దేశీయ ప్రైవేట్ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ మంగళవారం ప్రకటించింది. అయితే, భారత్‌లో స్టార్‌లింక్ సేవలందించేందుకు స్పేస్‌ఎక్స్ లైసెన్సు పొందడంపై ఈ ఒప్పందం ఆధాపడి ఉంటుందని ఎయిర్‌టెల్ స్పష్టం చేసింది. స్టార్‌లింక్ సేవలకు అవసరమైన లైసెన్సు దరఖాస్తును భారత ప్రభుత్వం ఇంకా సమీక్షిస్తోంది. స్టార్‌లింక్ మాతృసంస్థే స్పేస్‌ఎక్స్. ప్రధాని మోదీ గత నెలలో అమెరికాలో పర్యటించిన సందర్భంగా మస్క్‌తోనూ భేటీ అయ్యారు. ఆ సందర్భంగా స్పేస్, మొబిలిటీ, టెక్నాలజీ, ఆవిష్కరణలు తదితర అంశాలపై చర్చించారు. తర్వాత కొద్ది వారాలకే మస్క్ కు చెందిన విద్యుత్ కార్ల కంపెనీ టెస్లా, స్పేస్‌ఎక్స్ భారత్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా పావులు కదుపుతుండటం గమనార్హం.




### నీకు నేను.. నాకు నువ్వు

ఈ భాగస్వామ్యంలో భాగంగా ఇరు సంస్థలు కలిసి స్టార్‌లింక్ సేవలు ఎయిర్‌టెల్ సర్వీసుల కు ఏ విధంగా తోడ్పడతాయి..? భారత్‌లో స్పేస్‌ఎక్స్ నేరుగా సేవలందించేందుకు ఎయిర్‌టెల్ అనుభవం ఏ విధంగా దోహదపడుతుందని పరిశీలించనున్నాయి. భారత్‌లోని ఎయిర్‌టెల్ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేయడం కీలక మైలురాయి అని, భవిష్యత్ తరం శాటిలైట్ సేవలందించే విషయంలో కంపెనీ నిబద్ధతకు ఇది నిదర్శనమని భారతీ ఎయిర్‌టెల్ ఎండీ, వైస్ చైర్మన్ గోపాల్ విఠల్ అన్నారు. దేశంలోని ప్రస్తుతం ఇంటర్నెట్ సౌకర్యం లేని అత్యంత మారుమూల ప్రాంతాల్లోనూ తమ కంపెనీ గరిష్ఠ వేగంతో కూడిన ఇంటర్నెట్ సేవలందించేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడనుందన్నారు.

### పరస్పర ప్రయోజనాలపై పరిశీలన

ఈ ఒప్పందంలో భాగంగా స్పేస్‌ఎక్స్.. ఎయిర్‌టెల్ ద్వారా స్టార్‌లింక్ డివైజ్‌లతో పాటు సేవలను ఆఫర్ చేయనుంది. అలాగే, బిజినెస్ కస్టమర్లు, కమ్యూనిటీ సెంటర్లు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు తదితర వర్గాలతో అనుసంధానమయ్యే అవకాశాలను సైతం అన్వేషించనుంది.

# శాటిలైట్ ఇంటర్నెట్ అంటే ఏమిటి..

: భారతదేశంలోని అతిపెద్ద టెలికాం సంస్థలు ఎయిర్‌టెల్, జియోలు ఒకదాని తర్వాత మరొకటి శాటిలైట్ ఇంటర్నెట్ కోసం ఎలాన్ మస్క్ స్పేస్ ఎక్స్‌తో డీల్ కుదుర్చుకున్నాయి. దీంతో ఇప్పుడీ అంశం దేశమంతటా హాట్ టాపిక్‌గా మారింది. అసలీ శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసెస్ అంటే ఏమిటి.. స్టార్ లింక్ నేరుగా ఇంటర్నెట్‌ను మన ఇళ్లకు ఎలా తీసుకువస్తుంది.. ఇండియాలోని టెలికాం దిగ్గజాలైన జియో, ఎయిర్‌టెల్ గంటల వ్యవధిలోనే ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్ లింక్ శాటిలైట్ సర్వీసెస్‌తో డీల్ చేసుకోవడంతో.. ప్రస్తుతం ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. దశాబ్ద కాలంగా టెలికాం మార్కెట్లో నువ్వా నేనా అన్నట్టుగా పోటీపడుతున్న జియో, ఎయిర్‌టెల్ ఈ విషయంలో ఎందుకింతలా పోటీపడి మరీ ఒప్పందం చేసుకున్నారనే ప్రశ్న ప్రజల మనసులో మెదులుతోంది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు ఇండియాలో అమల్లోకి వస్తే ఏమవుతుంది? ఇప్పుడున్న ఇంటర్నెట్ సేవలకు, దీనికి తేడా ఏంటి? ఎంత వేగంతో డేటా వస్తుంది ? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలని చాలామంది ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానమేంటో ఇప్పుడు



తెలుసుకుందాం.శాటిలైట్ ద్వారా టీవికి కేబుల్ నెట్‌వర్క్ ఛానళ్లు రావడం అందరికీ తెలుసు. ఇదే ఆలోచనతోనే ఎలాన్ మస్క్ స్టార్ లింక్ కంపెనీ ఇంటింటికీ శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ కనెక్షన్ ఎందుకివ్వకూడదని ఆలోచించినట్లుంది. అనుకున్నదే తడవుగా ప్రయత్నాలు మొదలుపెట్టి ఈ ప్రయోగంలో సక్సెస్ అయింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల్లో ఈ సేవలను విస్తరించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు ఎలాన్ మస్క్.తాజాగా భారతదేశంలోని దిగ్గజ టెలికాం సంస్థలు జియో, ఎయిర్‌టెల్ సంస్థలు స్టార్ లింక్ సంస్థతో ఒప్పందం చేసుకోవడంతో ఈ దిశగా కీలక ముందడుగు పడినట్లయింది. దీంతో ఇప్పటి వరకూ మొబైల్, బ్రాడ్ బాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ద్వారా ఇంటర్నెట్ సదుపాయం పొందుతున్న భారతీయులు..

# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్

## నో చెప్పిన కేఎల్ రాహుల్




ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.

# ఆడవారిని నిందించడం ఫ్యాషన్ అయింది

## ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్

టీమ్ ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో తరచూ వీరు వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల వీరికి విడాకులు మంజూరైనట్టు వార్తలు వచ్చాయి. ఇక ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను చాహల్ ఓ అమ్మాయితో కలిసి వీక్షించడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు దేశమంతా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంబరాల్లో ఉంటే.. మరోవైపు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ గురించి కూడా అంతే చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహల్ సోషల్ మీడియా స్టార్, రేడియో జాకీ మహవష్‌తో జంటగా కనిపించాడు. దీంతో చాహల్-వర్మ విడిపోవడానికి ఈ అమ్మాయే కారణం అని రూమర్లు మొదలయ్యాయి. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించారంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ధనశ్రీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. చాహల్, ధనశ్రీ 2020లో వివాహం చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు ధనశ్రీ.. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరించేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సోషల్ మీడియాలో వీరిద్దరూ ఒకరిని ఒకరు అన్‌ఫాలో చేసుకోవడం. ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పేరును తీసేయడంతో వీరు విడాకులు తీసుకోబోతున్నారంటూ రూమర్స్ వ్యాపించాయి. అంతేకాదు ధనశ్రీ, చాహల్ జంట ఇటీవల కోర్టుకు హాజరైనట్టు కథనాలు వచ్చాయి.



# కోహ్లీ రికార్డ్ బ్రేక్ చేసిన హార్దిక్

హార్దిక్ పాండ్య గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే కొన్ని సందర్భాల్లో మైదానంలో మ్యాచ్ ఆడేటప్పుడు తన వింత హావాభావాలతో రకరకాల పోజులిస్తుంటాడు హార్దిక్. అలానే రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ విజయం సాధించిన తర్వాత తనకు అలవాటైన హావాభావలను ప్రదర్శిస్తూ ఫొటోకు పోజు ఇచ్చాడు హార్దిక్. ఛాంపియన్స్ ట్రోఫీతో కలిసి దుబాయ్ పిచ్‌పై ఫొటో దిగాడు. ఇప్పుడా ఫొటోనే సోషల్ మీడియాలో ఓ రికార్డును అందుకుంది.హార్దిక్ దిగిన ఆ పోజు.. కోహ్లీ రికార్డును కూడా బ్రేక్ చేసింది. గత టీ20 వరల్డ్ కప్ లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆ ట్రోఫీతో కోహ్లీ ఓ ఫొటో దిగి పోస్ట్ చేయగా.. అది కేవలం ఏడు నిమిషాల్లోనే 1 మిలియన్ లైక్స్‌ను దక్కించుకుంది. కానీ, ఇప్పుడు హార్దిక్ పాండ్య దిగిన పిక్ ఆ రికార్డును బ్రేక్ చేసింది. ఆరు నిమిషాల్లోనే మిలియన్ లైక్స్‌ను సొంతం చేసుకుంది.






# సన్ రైజర్స్ అభిమానులకు బిగ్ సర్ప్రైజ్

ఐపీఎల్ జోష్ మరికొన్ని రోజుల్లోనే మొదలవబోతోంది. టోర్నీలోని ఫ్రాంచైజీల సందడి మాములుగా లేదు. హైదరాబ్దా కు చెందిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తాజాగా అభిమానులకు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ సీజన్ కు గాను తమ జట్టు సభ్యులు ధరించే జెర్సీ ఫొటోలని తాజాగా విడుదల చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఇందుకు సంబంధించిన పోస్టును రిలీజ్ చేశారు. ఈ వీడియో క్షణాల్లో వైరలైంది. కుర్రాళ్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ నూతన జెర్సీలను ధరించి, తగ్గేదేలే అన్నట్లుగా ఫోజు పెట్టారు. ఇక ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో సోషల్ మీడియాను ఆరెంజ్ ఆర్మీ సభ్యులు షేక్ చేస్తున్నారు. దాదాపుగా గతేడాది ధరించిన జెర్సీలానే ఉంది.

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు




తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్సులు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం.

ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. 'ఓ+ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్ట్రాటజీ అయి ఉండవచ్చు.

# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్






హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కార్తీక్‌ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్





### కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ - శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.

దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ - శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల


# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మీర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.



# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివిరిక అండ

## కిరణ్ అబ్బవరం హామీ




యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలి పోయిన వాళ్లు ఇంటికి వెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడు తున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను

. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను.

నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. మీకు రేపు అవకాశం రావచ్చుంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at
PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-